:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో - 26.06.2021 ::

: : రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు = గానం :- డా॥ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ : :

**01.** పల్లవి : ఊరకే దొరుకునా వున్నతోన్నత సుఖము ।
సారంబు దెలిసికా జయము చేకొనుట ॥ ॥ ఊరకే ॥

**02.** చరణం : తలఁపులోపలి చింత దాఁటినప్పుడు గదా ।
అలరి దైవంబు ప్రత్యక్షమౌట ।
కలుషంపు దుర్మదము గడచినప్పుడు గదా ।
తలకొన్న మోక్షంబు తనకుఁ జేపడుట ॥ ॥ ఊరకే ॥

**03.** చరణం : కర్మంబు కసటు వోఁ గడగినప్పుడు గదా ।
నిర్మల జ్ఞానంబు నెరవేరుట ।
మర్మంబు శ్రీహరి నీ మఱఁగు జొచ్చినఁ గదా ।
కూర్మిఁ దన జన్మమెక్కుడు కెక్కుడౌట ॥ ॥ ఊరకే ॥

**04.** చరణం : తన శాంతమాత్మలోఁ దగిలినప్పుడు గదా ।
పనిగొన్న తన చదువు ఫలియించుట ।
యెనలేని శ్రీ వేంకటేశ్వరుని దాస్యంబు ।
తనకు నచ్చినఁ గదా దరిచేరి మనుట ॥ ॥ ఊరకే ॥

- - -